# జోతిష్యం.

## అనుకూల నక్షత్రాలు,తిధులు...!!

**సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్**

Regd. 192/2019

అశ్విని : నామకరణ, అన్నప్రాసన, గృహరంబ,గృహప్రవేశ,వివాహములకు.

భరణి : గయాది ప్రదేశాల్లో శ్రాద్ధాలకు, మంత్ర శాస్త్ర అధ్యాయానికి.

కృతిక : విత్తనాలు చల్లడానికి,మొక్కలు నాటడానికి.

రోహిణి : పెళ్ళిళ్ళు,ఇంటి పనులు, ఇతర అన్ని పనులకు.

మృగశిర : అన్ని పనులకు మంచిది

ఆర్ధ : నూతులు త్రవ్వడానికి,మంత్ర ప్రయోగాలకు, శివ పూజకు.

పునర్వసు : అన్నప్రాసన,చౌలది సర్వ కార్యాలకు శుబం. పెళ్లిళ్లకు మాధ్యమం.

పుష్యమి : పెళ్లిళ్లకు,గృహ ప్రవేశాలకు

ఆశ్లేష : యంత్ర పనిముట్ల ప్రారంబానికి

మఖ : ప్రయాణ శుబకార్యలకు

పుబ్బ : నూతులు త్రవ్వడానికి, విత్తనాలు చల్లడానికి.

ఉత్తర : పెళ్ళిళ్ళు,ఇతర అన్ని పనులకు.

హస్త : గృహ ప్రవేశాలకు తప్ప అన్ని ఇతర పనులకు

చిత్త : వివాహాలు,విద్య ప్రారంబం,గృహ ప్రవేశం వంటికి మంచిది

స్వాతి : పెళ్ళిళ్ళు వంటి అన్ని పనులకు.

విశాక : నూతులు త్రవ్వడానికి,మంత్ర ప్రయోగాలకు.

అనురాధ : పెళ్ళిళ్ళు,ఉపనయనాలకు,ఇతర అన్ని శుబకార్యలకు

జేష్ఠ : నూతులు త్రవ్వడానికి,ప్రయాణాలకు

మూల : పెళ్ళిళ్ళు,ఉపనయనాలకు,ప్రయాణాలు

పూర్వాషాడ : నూతులు త్రవ్వడానికి

ఉత్తరాషాడ : అన్ని పనులకు మంచిది

శ్రవణం : గృహ ప్రవేశాలకు తప్ప అన్ని ఇతర పనులకు

ధనిష్ఠ : వ్యాపార పనులకు,యంత్రాలకు, పెళ్లిళ్లకు

శతబీశ : నూతులు త్రవ్వడానికి, అన్ని పనులకు

పూర్వాభాద్ర : విద్య ఆరంబనికి , నూతులు త్రవ్వడానికి

ఉత్తరాభాద్ర : అన్ని పనులకు

రేవతి : పెళ్ళిళ్ళు,ఉపనయనములు,యాత్రలు.

??తిధులు- ఫలితాలు??

పాడ్యమి – మధ్యాహ్న అనంతరం జయమవుతాయి

విదియ – ఎ పని చేసిన సంతోషాన్ని ఇస్తుంది

తదియ – సౌక్యం, కార్య సిద్ధి

చవితి – మధ్యాహ్న అనంతరం జయమవుతాయి

పంచమి – ధన ప్రాప్తం, శుబయోగం

షష్టి – కలహం, రాత్రి కి శుభం

సప్తమి – సౌక్యకరం

అష్టమి -కష్టం

నవమి – వ్యయ ప్రయాసలు

దశమి – విజయ ప్రాప్తి

ఏకదశి – సామాన్య ఫలితములు

ద్వాదశి – బోజన అనంతరం జయం

త్రయోదశి -జయం

చతుర్దశి -రాత్రి కి శుభం

పౌర్ణమి – సకల శుబకరం

అమావాస్య- సాయంత్రం నుండి శుబకరం

షష్టి – శనివారం, సప్తమి – శుక్రవారం, అష్టమి – గురువారం, నవమి – భుదవారం, దశమి – మంగళవారం, ఏకాదశి – సోమవారం, ద్వాదశి – ఆదివారం ,ఇట్లు వచ్చిన ఏ విధమైన శుభకార్యాలు చేసుకోనరాదు.
వీటిని దగ్ధయోగాలు అంటారు.

నక్షత్రాలు ప్రయోజనాలు?

దృవ నక్షత్రాలు:- ఉత్తర, ఉత్తరాషాడ, ఉత్తరాభాద్ర, రోహిణి నక్షత్రాలు. స్ధిరమైన పనులు చేయుటకు పనికి వస్తాయి. నూతన కార్యములు కాకుండా ఉన్నవి. ఉదా:-గృహ నిర్మాణం, ఉద్యోగం.

చర నక్షత్రాలు:- స్వాతి, పునర్వసు, శ్రవణం, ధనిష్ఠ, శతభిష నక్షత్రాలు చర నక్షత్రాలు. ఈ నక్షత్రాలలో యాత్రలు, విద్యా, వాహన చోదనం, గృహారంభం, నూతన కార్యములు చేయుటకు పనికి వస్తాయి.

ఉగ్ర నక్షత్రాలు:- భరణి, మఖ, పుబ్బ, పూర్వాషాడ, పూర్వాభాద్ర నక్షత్రాలు ఉగ్ర నక్షత్రాలు. ఈ నక్షత్రాలు శుభ కార్యాలకు మంచిది కాదు. ఆయుధాల ప్రయోగానికి, మందులు తయారు చేయటానికి పనికి వస్తాయి.

మిశ్రమ నక్షత్రాలు:- విశాఖ, కృత్తిక నక్షత్రాలు. ఇవి మిశ్రమ నక్షత్రాలు. ఇవి యజ్ఞ క్రియలు, దేవాలయ కార్యములు చేయుటకు మంచివి. నిప్పు, బాంబులు, పేలుడు పదార్ధాలు చేయుటకు మంచిది.

క్షిప్ర నక్షత్రాలు:- అశ్విని, హస్త, పుష్యమి, అభిజిత్ నక్షత్రాలు క్షిప్ర నక్షత్రాలు. విద్యారంభానికి, అమ్మకాలకి, ఔషదాలు తీసుకొనుటకు, పనిలో సత్ఫలితాలు ఇచ్చే వాటికి, వెంటనే జరిగే పనులకు ఈ నక్షత్రాలు మంచివి.

మృదు నక్షత్రాలు:- మృగశిర, రేవతి, చిత్త, అనురాధ నక్షత్రాలు మృదు నక్షత్రాలు. ఇవి లలిత కళలు, స్నేహం చేయటానికి, నూతన వస్త్రాలు కొనటానికి, దరించటానికి, దౌత్య కార్యాలకు, వివాహములకు మంచిది.

దారుణ నక్షత్రాలు:- మూల, జ్యేష్ఠ, ఆశ్లేష, ఆరుద్ర నక్షత్రాలు దారుణ నక్షత్రాలు. ఈ నక్షత్రాలు హింస, దొంగతనం, ఆందోళన కార్యములకు, ఎదుటివారిని జయించటానికి, తాంత్రిక విద్యలకు, చేతబడులు చేయటానికి, ఇతరులను లొంగతీసుకోవటానికి పనికి వస్తాయి.

ఊర్ధ్వముఖ నక్షత్రాలు:- ఆరుద్ర, పుష్యమి, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రోహిణి , ఉత్తరాత్రయ నక్షత్రాలు వీటి దృష్టి ఆకాశం వైపుకు ఉంటుంది.కాబట్టి రాచ కార్యాలకు, వ్యవహారాలకు, గృహప్రవేశాలకు, దనుర్విద్యలకు, విమాన చోదనం, గృహ నిర్మాణం, విత్తనాలు చల్లుటకు, దేవాలయ నిర్మాణాలు, రాకెట్ ప్రయోగాలకు మంచివి.

అధోముఖ నక్షత్రాలు:-మూల, ఆశ్లేష, విశాఖ, కృత్తిక, పుబ్బ, పూర్వాషాడ, పూర్వాబాద్ర నక్షత్రాలు వీటి దృష్టి క్రింది వైపుకు ఉంటుంది. బావులు త్రవ్వటానికి, నాగలి పట్టుటకు, పునాదులు త్రవ్వటానికి పనికి వస్తాయి.

తిర్యఙ్ముఖ నక్షత్రాలు:- మృగశిర, రేవతి, చిత్త, అనురాధ, హస్త, స్వాతి, పునర్వసు, అశ్విని, జ్యేష్ఠ ఇవి రోడ్లు వేయుటకు, ముందుకు సాగే వాటికి, ద్వజ స్తంభ ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠలకు మంచిది.

పంచక నక్షత్రాలు:- ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి, శుభకార్యాలకు మంచిది. క్రూర కర్మలు ప్రారంభించుటకు, సాహస కార్యములకు ఈ నక్షత్రాలు పనికి రావు.

గండ నక్షత్రాలు:- ఆశ్లేష, మఖ, జ్యేష్ఠ, మూల, రేవతి, అశ్వని నక్షత్రాలలో శిశువు జన్మించిన విశేషంగా గ్రహ శాంతులు చేయవలెను.

జ్యేష్ఠ మాసంలో వివాహం - త్రిజ్యేష్ఠ�

త్రిజ్యేష్ఠ అనే అంశంలో నుండి ప్రారంభమైంది ఈ జ్యేష్ఠ మాసం జ్యేష్ఠుడి పెళ్లి అనే అంశం. అయితే ముహూర్తాల విషయంలో వివాహం జ్యేష్ఠ మాసంలో శుభప్రదము అని చెప్పారు.

'మాఘ ఫాల్గుణ వైశాఖా జ్యేష్ఠ మాసాశ్శుభప్రదా' అని జ్యేష్ఠ మాసం విశేషంగా చెప్పారు. అందునా మరొక విశేషం ఏమిటి చెప్పారు అంటే 'జ్యేష్ఠమాసి కరగ్రహో నశుభకృత్ జ్యేష్ఠాంగనా పుత్రయో' అని వున్నది. అనగా జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠులుగా పుట్టిన వధూవరులకు వివాహం చేయరాదు అని.

ఈ మధ్యకాలంలో జ్యేష్ఠ మాసంలో పెళ్లి అనే విషయం ప్రస్తావనకు వస్తే మా అబ్బాయి ఇంటిలో పెద్దవాడు కావున జ్యేష్ఠ మాసంలో వివాహం చేయము అనేవారు. జ్యేష్ఠ మాసంలో వివాహం చేయవద్దని చెప్పేవారు ఎక్కువయ్యారు.

జ్యేష్ఠ సంతానం అనగా వున్న వారిలో జ్యేష్ఠులు కాదు. 'అద్యగర్భప్రసూతాయాః' ఏ తల్లికి అయిననూ ప్రథమ గర్భంలో పుట్టిన సంతతికి మాత్రమే జ్యేష్ఠులు అని వర్ణించారు.

దంపతులు ఇరువురూ జ్యేష్ఠ సంతతి అయి వారికి జ్యేష్ఠ మాసంలో వివాహం చేయుట వలన మూడు జ్యేష్ఠలు అవుతాయి కావున త్రిజ్యేష్ఠ దోషం ఆపాదించబడుతుంది. కావున జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠులయిన వధూవరులు యిరువురికి వివాహం చేయుట నిషేధము. ఒకరు జ్యేష్ఠులు మరొకరు జ్యేష్ఠులు కాకపోయిన ఎడల వివాహం చేయవచ్చును.

పూర్వకాలామృతంలో మరొక విశేషం చెప్పారు. 'జ్యేష్ఠేమాస్యపి జాతియోశ్చ యదివా జ్యేష్ఠోడు సంభూతయోః దంపత్యోర్యది యేనకేన విధినా జ్యేష్ఠాత్రయం చాస్తిచేత్ త్రిజ్యేష్ఠాహ్వాయ

దోషదోహి సతతం నాప్యాద్య గర్భద్వయే' - త్రిజ్యేష్ఠ స్వరూపం కాకపోయిననూ వధూవరులు ఇరువురూ జ్యేష్ఠా నక్షత్రంలో పుట్టిననూ, ఇరువురూ జ్యేష్ఠ మాసంలో పుట్టిననూ ఆ వధూవరులకు జ్యేష్ఠ మాసంలో వివాహం నిషేధం అని చెప్పారు.

పై మూడు రూపాలలో ఒకవేళ జ్యేష్ఠ మాసంలో వివాహం చేయవలసి వస్తే- 'వివాహో యది కర్తవ్యశ్చాద్య గర్భ ద్వయరపి. అన్యోన్య రాశిమిత్రత్వే శుభం ప్రాహమునిర్మనుః' - ఆ వివాహం చేసుకునే దంపతులకు రాశి మైత్రి వున్న యెడల వివాహం చేయవచ్చును అని వున్నది.

వధూవరులలో ఒకరు జ్యేష్ఠ మాసం మరొకరు వేరే మాసంలోను, ఒకరు జ్యేష్ఠా నక్షత్రం మరొకరు వేరే నక్షత్రంలోను, ఒకరు జ్యేష్ఠుడుగా మరొకరు అన్యులుగా జన్మిస్తే ఈ చర్చ అవసరం లేదు. త్రిజ్యేష్ఠ దోషంగా చెప్పబడిన వధూవరులకు యిరువురికీ మాసాధిపతుల మైత్రి వుంటే జ్యేష్ఠ మాసంలో వివాహం చేయవచ్చును.

వధూవరులు ఇరువురు జ్యేష్ఠులు అయి వారిలో ఒకరిది జ్యేష్ఠా నక్షత్రమై జ్యేష్ఠమాసములో పెళ్ళి అయితే అది జ్యేష్ఠ చతుష్టయం అవుతుంది. ఇద్దరు జ్యేష్ఠులై వారిరువురి నక్షత్రాలు జ్యేష్ఠ నక్షత్రాలై జ్యేష్ఠమాసంలో పెళ్ళి అయితే అది జ్యేష్ఠ పంచకం అవుతుంది. ఈ విధంగానైనా త్రిజ్యేష్ఠ గాని, జ్యేష్ఠా చతుష్టయం గాని, జ్యేష్ఠా పంచకం గాని పనికి రాదు.

'అద్యగర్భ ప్రసూతయోర్యత్ర వివాహం కారయేద్యది మాసాధిపతి మిత్ర వశా దత్రశుభావహః - ముహూర్తదర్పణం ఈ విధంగా ఎన్నో మతాంతర పాఠాలు ఈ జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠుడికి వివాహం చేయు విషయంలో చెప్పారు.

నక్షత్ర గోచారం స్థితి.

సకల గ్రహాలు రాశులను చూసినట్లే నక్షత్రాలను కూడా చూస్తుంటాయి. రవి, చంద్రులు తామున్న నక్షత్రం నుండి 14, 15 నక్షత్రాలను చూస్తారు. శని తానున్న నక్షత్రం నుండి 3, 15,

19 నక్షత్రాలను చూస్తాడు. గురుడు తానున్న నక్షత్రం నుండి 10, 15, 19 నక్షత్రాలను చూస్తాడు. కుజుడు తానున్న నక్షత్రం నుండి 3, 7, 8, 15 నక్షత్రాలను, బుధ, సుక్రులు తామున్న నక్షత్రం నుండి 1, 15 నక్షత్రాలను చూస్తారు. పూర్ణ చంద్రుని దృష్టి శుభాన్ని, క్షీణ చంద్రుని దృష్టి అశుభ ఫలితాన్ని ఇస్తుంది.

రవి జన్మ నక్షత్రం లేదా నామ నక్షత్రాన్ని చూస్తుంటే రోగం, ధన నష్టం కలుగుతుంది. క్షీణ చంద్రుని దృష్టి మంచిది కాదు. కుజ దృష్టి అశుభ ఫలితాలను ఇస్తుంది. బుధ దృష్టి క్షేమాన్ని, లాభాన్ని కలిగిస్తుంది. శని దృష్టి వల్ల ఆపదలు, మరణం సంభవిస్తాయి. గురు, శుక్ర దృష్టి వల్ల శ్రేయస్సు, లాభం కలుగుతాయి.
రవి, చంద్రులు జన్మ లేదా నామ నక్షత్రాన్ని చూడటం మృత్యుప్రదం. రవి, కుజుల దృష్టి మృత్యుప్రదం. రవి, బుధుల దృష్టి కార్యభంగం. రవి, గురుల దృష్టి జయం, లాభం, సౌఖ్యం కలుగుతాయి. రవి, శుక్రుల దృష్టి  మరణం. రవి, శనుల దృష్టి  మృత్యుప్రదం.  చంద్ర, కుజులు జన్మ లేదా నామ నక్షత్రాన్ని చూస్తుంటే అశుభం కలుగుతుంది. బుధ, చంద్రుల దృష్టి వల్ల లాభం కలుగుతుంది. చంద్ర, శుక్రుల వీక్షణ వల్ల జయం, లాభం కలుగుతాయి. శని, చంద్రుల దృష్టి వల్ల మరణం కలుగుతుంది. గురు, బుధ దృష్టి వల్ల మరియు బుధ, శుక్ర వీక్షణం వల్ల విశేష లాభం, కార్య జయం కలుగుతాయి. బుధ, శనులు గాని, గురు, శనులు గాని చూడటం ఆలన కార్య నాశనం. శని, శుక్ర వీక్షణం వలన మృత్యుప్రదం కలుగుతాయి.
నాలుగు నైసర్గిక పాపగ్రహాలు జన్మ నక్షత్రాన్ని చూస్తుంటే తప్పక మరణం కలుగుతుంది. నాలుగు నైసర్గిక శుభ గ్రహాలు అంటే చంద్ర, బుధ, గురు, శుక్రులు చూస్తుంటే విశేష లాభం, సౌఖ్యం, జయం, అభివృద్ధి కలుగుతాయి.ఓం శనైచ్చరాయనమః